ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 08.08.2025 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఫోన్ ట్యాపింగ్ కేసు వ్యవహారంపై సీబీఐతో దర్యాప్తు చేయించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఈ ఉదయం హైదరాబాద్ లో సిట్ విచారణకు మంత్రి హాజరయ్యారు.

2. రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదో తెలపాలని బీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు ప్రశ్నించారు.

3. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ సహకారం కోరినట్టు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.

4. రాష్ట్రంలో నేడు, రేపు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం పసుపు రంగు హెచ్చరిక జారీ చేసింది.

**బండి సంజయ్-ఫోన్ ట్యాపింగ్**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తాను మొదటి బాధితుడినని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. తనతో పాటు తన కుటుంబ సభ్యులు , పార్టీ నాయకులు , కార్యకర్తల ఫోన్లను కూడా ట్యాప్ చేశారని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఈరోజు

హైదరాబాద్‌లోని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఎదుట విచారణకు హాజరయ్యే ముందు తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. ఈ కేసును సీబీఐతో దర్యాప్తు చేయించాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని సిట్ చేస్తున్న విచారణపై తనకు నమ్మకం లేదన్నారు. ఈ విచారణ కేవలం కాలయాపన కోసమే జరుగుతోందని అనుమానం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వానికి సంబంధించి వివిధ కేసుల్లో కమిషన్ల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తోందని, కమిషన్లు నివేదికలు ఇచ్చినా ఒక్కరిని కూడా అరెస్ట్ చేయలేదని సంజయ్ ఆరోపించారు. కాంగ్రెస్ , బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కయ్యాయని అంటూ బండి సంజయ్ , ఈ కేసును సీబీఐతో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు. తన వద్ద ఉన్న సమాచారాన్ని సిట్‌కు పూర్తిగా అందిస్తానని తెలిపారు.

(డెస్క్)

**కేటీఆర్**

కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చకుండానే రాష్ట్ర ప్రభుత్వం సంబరాలు చేసుకోవడం హాస్యాస్పదమని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు విమర్శలు చేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ అనుమతి కోసం ఎదురుచూస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం , తమ పరిధిలో ఉన్న మిగతా హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వ సివిల్ , మెయింటెనెన్స్ కాంట్రాక్టులలో 42 శాతం బీసీ లకు రిజర్వేషన్లు ఇవ్వడానికి అడ్డు ఏముందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు బడ్జెట్‌లు

ప్రవేశపెట్టినా, హామీ ఇచ్చిన ఒక లక్ష కోట్ల బీసీ సంక్షేమ నిధుల్లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని ఆరోపించారు.

(డెస్క్)

**కోమటి రెడ్డి-నితిస్ గడ్కరి**

రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ సహకారం కోరినట్టు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి ఎన్‌హెచ్- 65ని ఆరు వరుసలుగా విస్తరించడానికి , ఇరుపైపులా సర్వీస్ రోడ్ల నిర్మాణానికి సహకారం అందించాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని విజ్ఞప్తి చేసినట్టు ఈ ఉదయం సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. ఎన్‌హెచ్-65పై పెరుగుతున్న రద్దీ వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని , రోడ్డును మెరుగుపరచడం ద్వారా ప్రజల ప్రాణాలను కాపాడటమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

(డెస్క్)

**వరలక్ష్మి వ్రతం**

రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు వరలక్ష్మీ వ్రతం వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ పర్వదినాన్ని జరుపుకుంటున్నారు. ప్రత్యేక పూజలు, నోములు నిర్వహించి అమ్మవారిని కొలుస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయాలు కిక్కిరిసిపోయాయి. పవిత్ర శ్రావణ శుక్రవారం సందర్భంగా

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలందరికీ వరలక్ష్మి వ్రత శుభాకాంక్షలు తెలియజేశారు. అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని , అందరి జీవితాలు సుఖ సంతోషాలతో , సిరి సంపదలతో నిండిపోవాలని ఆయన ఆకాంక్షించారు. లక్ష్మీ దేవి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని ప్రార్థిస్తూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వరలక్ష్మీ వ్రతం శుభాకాంక్షలు తెలిపారు.

(డెస్క్)

ఆసిఫాబాద్-వరలక్షి వ్రతం

శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని ఆసిఫాబాద్ జిల్లాలోని బ్రాహ్మణవాడ , సరస్వతీ శిశు మందిర్ , కాగజ్‌నగర్, బాలాజీ నగర్ , కౌటాల, బెజ్జూర్ మండలాల్లో మహిళలు సామూహిక వరలక్ష్మీ వ్రతం వేడుకలు , పూజలు నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేములవాడ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన మహాలక్ష్మి , రాజ రాజేశ్వరి దేవి , బాల త్రిపుర సుందరి దేవి ఆలయాల్లో మహిళలు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిం చారు.
(పీటీసీ, ఆసిఫాబాద్/సిరిసిల్ల)

బ్రేక్

**కిసాన్ సమ్మాన్ నిధి-వరంగల్**

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం తమకు ఆర్థికంగా ఎంతగానో తోడ్పడుతోందని, ఈ పథకం ద్వారా లభించే సాయం తమకు ఆర్థిక భరోసా

ఇస్తోందని హన్మకొండ జిల్లా చింతగట్టుకు చెందిన రైతు లబ్దిదారు రాజ్‌కుమార్ సంతోషం వ్యక్తం చేశారు.

(సౌండ్ బైట్ లబ్దిదారు రాజ్‌కుమార్)

(పీటీసీ, వరంగల్)

**సిరిసిల్ల- గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం**

కేంద్ర ప్రభుత్వ పథకాలు తమకు ఎంతో మేలు చేస్తున్నాయని , రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన లబ్దిదారు లోకోజు సతీష్ కుమార్ చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద తమకు ఉచిత రేషన్ బియ్యం అందుతుందని ఆకాశవాణితో చెబుతూ...

(బైట్ లబ్దిదారు ... లోకోజు సతీష్ కుమార్)

(పీటీసీ, సిరిసిల్ల)

**మహబూబాబాద్-యూరియా**

మహబూబాబాద్ జిల్లాలో యూరియా కొరత లేదని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల తెలిపారు. జిల్లాలో మూడు వేల మెట్రిక్ టన్నుల యూరియా నిలువ ఉందన్నారు. రైతులు తగు మోతాదులో మాత్రమే మందులను వాడాలని ఆకాశవాణితో చెప్పారు.

(బైట్ వ్యవసాయ శాఖ అధికారులు విజయనిర్మల )

(మహబూబాబాద్ జిల్లా, పిటిసి)

వాతావరణం

రాష్ట్రంలో నేడు , రేపు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. నేడు నల్గొండ , మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట్, జోగులాంబ గద్వాల్ జిల్లాల్ పసుపు రంగు హెచ్చరిక జారీ చేసింది. రేపు నల్గొండ, సూర్యాపేట, నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని సూచించారు. ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని , అవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని , ముఖ్యంగా వాగులు , వంకల దగ్గరికి వెళ్లేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు.

(డెస్క్)

**యాదాద్రి-వర్షాలు**

యాదాద్రి భువనగిరి జిల్లాలో నిన్న రాత్రి కురిసిన వర్షాలకు ఈ భారీ వర్షాల ప్రభావంతో జిల్లాలో పలు వాగులు ఉధృతంగా ప్రవహించాయి. ఆత్మకూరు మండలంలో అత్యధికంగా 154 0 మి.మీ వర్షపాతం నమోదైంది. అడ్డగూడూరు మండలంలో నక్కల వాగు , వలిగొండలో మూసి వాగు పొంగిపొర్లడంతో పలు ప్రాంతాలకు రాకపోకలకు అంతరాయం కలిగింది.

(పీటీసీ, భువనగిరి)

మెదక్-వర్షం

మెదక్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో నిన్న భారీ వర్షం కురిసింది. అత్యధికంగా నర్సాపూర్ నియోజకవర్గంలోని కాగజ్ మద్దూరులో 86.3 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. అయితే , పాపన్నపేట మండలంలోని మిన్పూర్‌లో అతి తక్కువగా 2.8 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది.

(పీటీసీ, మెదక్)

**మంచిర్యాల-శ్రీరామసాగర్**

రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి అన్నారు. మంచిర్యాల జిల్లాలోని శ్రీరామసాగర్ ప్రాజెక్టు నుంచి వానా కాలం పంటల కోసం ఆయకట్టుకు కాకతీయ , లక్ష్మి కాల్వల ద్వారా నీటిని విడుదల చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు నీటిని పొదుపుగా వాడాలని సూచించారు. శ్రీరామసాగర్ ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 1091 అడుగులు ఉండగా, ఈరోజు ఉదయం వరకు 1078.30 అడుగుల మేర 40.304 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

(పీటీసీ, మంచిర్యాల)

**నాగర్‌కర్నూల్ -అమృత్ 2.0 పథకం**

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమృత్ 2.0 పథకం

ప్రారంభం కానుంది. సుమారు 36 కోట్ల రూపాయలతో ఆరు కొత్త నీటి ట్యాంకులు , 25 కిలోమీటర్ల పైప్‌లైన్లు నిర్మించి , రోజుకు 43 లక్షల లీటర్ల నీటిని సరఫరా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ పనులకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ఈరోజు శంకుస్థాపన చేస్తారని మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి ఆకాశవాణితో చెబుతూ...

బైట్ ... నాగిరెడ్డి

(పీటీసీ, నాగర్ కర్నూల్)